శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022



20న కడప జిల్లాలో శ్రీ పవన్ కళ్యాణ్ పర్యటన



*జనసేన కౌలు రైతు భరోసా యాత్ర.... సిద్ధవటంలో రచ్చబండ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 20వ తేదీ శనివారం ఉమ్మడి కడప జిల్లాలో పర్యటిస్తారు. సాగు నష్టాలు, అప్పుల బాధలతో కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం సిద్ధవటంలో జరిగే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. రైతు కుటుంబాల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొంటారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాలతోపాటు ప్రకాశం జిల్లాలో పూర్తయ్యింది. ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో తొలి విడత పూర్తయిన విషయం తెలిసిందే.

శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్యాకేజీ ఇచ్చే మగాడు ఇంకా పుట్టలేదు

బాధ్యత అంటే అర్థం తెలియని అమర్నాథ్ మంత్రిలా అయ్యారు
చిత్తశుద్ధి ఉంటే అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీని కాపాడండి
వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టిన నాడే ప్రజలకు స్వతంత్రం
మీడియా సమావేశంలో జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీ బోలిశెట్టి సత్య, అధికార ప్రతినిధి పర్చూరి భాస్కరరావు

శతఘ్ని న్యూస్: రాజకీయ నాయకులు బాధ్యతగా ఉండాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యాఖ్యల్ని అర్థం చేసుకునే స్థాయి మంత్రి శ్రీ అమర్నాథ్ కి లేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ స్పష్టం చేశారు. జనసేన పార్టీ కార్పోరేటర్లకు ఉన్న జ్ఞానం కూడా లేని మీకు మంత్రి వర్గంలో చోటు దక్కిందో చెప్పాలన్నారు. మంగళవారం అనకాపల్లిలో పార్టీ అధికార ప్రతినిధి శ్రీ పర్చూరి భాస్కరరావుతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవం రోజున శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రసంగంలోని ముఖ్య అంశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల పట్ల శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రమే బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో వేలాది మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారి గురించి ఈ ముఖ్యమంత్రి ఏనాడు ఆలోచించలేదన్నారు. సీఎం సొంత జిల్లాలో 147 మంది రైతులు చనిపోతే.. 20వ తేదీ వారిని ఆదుకోవడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కడప జిల్లా వెళ్తున్నారు. ఇలాంటి వాటితో అధికార పార్టీ నేతలకు సంబంధం ఉండదు. మాట్లాడితే ప్యాకేజీ ప్యాకేజీ అంటారు.. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్యాకేజీ ఇచ్చే మగాడు ఇంకా పుట్టలేదు. మీ ముఖ్యమంత్రికి దమ్ము ఉంటే రాష్ట్రంలో ఏ సమస్య మీద అయినా శ్రీ పవన్ కళ్యాణ్ గారితో ఓపెన్ డిబేట్ కి వస్తే ఎవరేంటో ప్రజలకు తెలుస్తుందన్నారు.

శ్రీ పర్చూరి భాస్కరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రయోజనాలకు ఢిల్లీలో తాకట్టు పెట్టిన మీరు శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడడానికి మించిన అవివేకం లేదు. మీ ముఖ్యమంత్రి 25 ఎంపీలు గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి హోదా తెస్తానన్నాడు. పార్లమెంటులో ఒక్క వైసీపీ ఎంపీ పట్టు మని ప్లకార్డు ప్రదర్శించిన దాఖలాలు లేవు. మీ స్వార్థ ప్రయోజనాల వల్ల కేంద్రం మీద ఒత్తిడి తేలేకపోతున్నారు. స్వతంత్రం లేని పరిస్థితుల్లో మీరున్నారో మేమున్నామో మంత్రి శ్రీ అమర్నాథ్ తెలుసుకుంటే మంచిది. మా పార్టీ అధినేత ఒక్క రోజైనా ఢిల్లీ పెద్దల వద్ద రాష్ట్ర ప్రయోజనాలు ప్రస్తావించారా?

టైర్ల పరిశ్రమ తెచ్చామని చెబుతున్న మంత్రి అమర్నాథ్.. ఆ పరిశ్రమ గత ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. గత ప్రభుత్వంలో అనుమతులు వస్తే మీరు ప్రారంభించి చంకలు గుద్దుకుంటున్నారు. గత ప్రభుత్వం వేసిన శంకుస్థాపన రాళ్లు తీసి మీ పార్టీ అధినేత ఫోటోలు వేసుకుంటున్నారు. ఇదేం సంస్కృతి. మంత్రిగా మూడు నెలల్లో ఎన్ని కొత్త పరిశ్రమలకు మీరు శంకుస్థాపనలు చేశారో.. ఎంత మందికి ఉపాధి కల్పించారో రాష్ట్ర ప్రజలకు చెప్పగలరా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో అనకాపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు షుగర్ ఫ్యాక్టరీని నిలబెట్టాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నాం. మీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం చేతలు లేవని ప్రజలు అనుకుంటున్నారు.

ఇక మీ మంత్రి పదవి కోసం మీ పార్టీలో ఉన్న ఆరుగురు సామంత రాజులకు ఎంత ప్యాకేజీ ఇచ్చారో ప్రజలకు చెప్పాలి. మీరు దిగిపోయిన రోజునే అనకాపల్లి ప్రజలకు స్వతంత్రం వస్తుంది. లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపుతున్న మీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలకుల్ని తరిమికొట్టిన చందంగా తరిమికొట్టిన నాడే రాష్ట్ర ప్రజలకు స్వతంత్రం వస్తుంది. ఆ బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందన్నారు.

జనంకోసం జనసేన 261వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ దానిమ్మ మొక్కల పంపిణీ

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం, జనంకోసం జనసేన 261వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ దానిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం 800 మొక్కలు పంచడం జరిగింది. మొత్తం 29400 దానిమ్మ మొక్కల పంపిణీ జరిగింది. ఈరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట మండల అధ్యక్షులు మరిశే రామకృష్ణ, జగ్గంపేట మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, జగ్గంపేట మండల బిసి సెల్ అధ్యక్షులు రేచిపూడి వీరబాబు, జగ్గంపేట మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బీడీల రాజబాబు, జగ్గంపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు చల్లా చిట్టిరాణి, జగ్గంపేట మండల అధికార ప్రతినిధి పాలిశెట్టి సతీష్, జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి చింతా సురేష్, జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి మండపాక శ్రీరామ్, జగ్గంపేట మండల కార్యదర్శి సింగం శ్రీనివాస్, జగ్గంపేట మండల సంయుక్త కార్యదర్శి తోటకూర నూకరాజు, జగ్గంపేట పట్టణ అధ్యక్షులు గవర సుధాకర్, జట్లా వీరభద్రం, లంకపల్లి అజయ్ (బన్ను), బిరద జయంత్, కామిరెడ్డి లక్ష్మణ్ కుమార్, భీమన రుషి, మలిరెడ్డి తేజ సుబ్రహ్మణ్య స్వామి, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలియజేసారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022



వైసీపీ పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు జనసేన విముక్తి కల్పిస్తుంది

* మంత్రి అమర్నాథ్ లాంటి వారికీ ఆ పార్టీ నుంచి స్వతంత్రం లభించాలి
* వైసీపీ నేతల్ని చూసి జనం జాలి పడుతున్నారు
* జనసేన అధికార ప్రతినిధి శ్రీ సుందరపు విజయ్ కుమార్

శతఘ్ని న్యూస్: వైసీపీ కబంధ హస్తాల నుంచి వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రజలకు జనసేన పార్టీ విముక్తి కల్పించి స్వతంత్రం తీసుకువస్తుందని పార్టీ అధికార ప్రతినిధి శ్రీ సుందరపు విజయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలతో పాటు ఆ పార్టీ అధినాయకత్వం వద్ద బానిస బతుకులు బతుకుతున్న మంత్రి శ్రీ అమర్నాథ్ లాంటి నాయకులకు కూడా స్వతంత్రం సిద్ధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. పచ్చ కామెర్లు వచ్చిన వారికి ఊరంతా పచ్చగా కనిపిస్తుందనే పరిస్థితుల్లో మీరున్నారన్నారు. జనసేన పార్టీ, అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై మంత్రి శ్రీ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. శ్రీ సుందరపు విజయ్ కుమార్ మీడియాకు విడుదల చేసిన ఓ వీడియోలో మాట్లాడుతూ..

అమర్నాథ్ మీరు బానిస బతుకులు బతుకుతూ.. మీరు ఇంకొకరి మోచేతి నీరు తాగుతూ జనసేన గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. జనసేన పార్టీకి తెలుగుదేశం పార్టీకి అస్సలు సంబంధం ఏంటి? మిమ్మల్నీ.. మీ మంత్రుల్ని.. ఎమ్మెల్యేలను.. ఆఖరికి మీ పార్టీ కేడర్ ని చూసి ఈ రాష్ట్రం మొత్తం జాలి పడుతోంది. మీ పార్టీ అధ్యక్షుడు శ్రీ జగన్ రెడ్డితో పాటు శ్రీ విజయసాయిరెడ్డి దగ్గర కూడా మీరు బానిస బతుకులు బతుకుతున్నారు. మీ నాన్న గారంటే విశాఖలో మా అందరికీ ఒక గౌరవం ఉంది. ఆ గౌరవాన్ని బజార్లో పెట్టిన నువ్వా జనసేన పార్టీ గురించి మాట్లాడేది. బానిస బతుకు నువ్వు బతుకుతూ ఎదుటి వారి వైపు వేలెత్తి చూపడం వింతగా ఉంది. ముందుగా నీకు వైసీపీ నుంచి ఎప్పుడు స్వతంత్రం వస్తుందో చూసుకో.. మిందిగ్రామానికి చెందిన నెవ్వు గాజువాకలో నిలబడే దమ్ము లేక.. కులాన్ని అడ్డు పెట్టుకుని గెలిచేయొచ్చన్న నమ్మకంతో అనకాపల్లి నుంచి పోటీ చేశారు. ఎన్నికల ముందు అది చేస్తా ఇది చేస్తా అని ప్రగల్భాలు పలికావు. ఇక అనకాపల్లి జనం ఓట్లు వేయరని తెలిసి పక్క చూపులు చూస్తున్నావు. జనసేన పార్టీ ఎన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసే సంగతి తర్వాత ముందు నీకు మంత్రి పదవి తెచ్చిపెట్టిన అనకాపల్లిలో తిరిగి నీకు పోటీ చేసే ధైర్యం ఉందా?

మాట మాట్లాడేప్పుడు ముందూ వెనుకా చూసుకుని మాట్లాడాలి. జనసేన పార్టీలో మా నాయకుడి దగ్గర మా అందరికీ స్వతంత్రం ఉంది. ఎవరైనా ఎప్పుడైనా వెళ్లి కలిసే అవకాశం ఉంది. వైసీపీలో మీ నాయకుడి దగ్గర మీకు ఎంత స్వతంత్రం ఉందో చెప్పలరా? స్వతంత్ర సమరయోధుల్ని గౌరవించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తున్న పార్టీ మాది. మీరు ఎవరి అడుగుజాడల్లో నడుస్తున్నారో అందరికీ తెలుసు. మీ స్ఫూర్తి గురించి పేర్లు చెప్పాలంటే చార్లెస్ శోభరాజ్ తదితరుల పేర్లు చెప్పాలని ప్రజలే చెబుతున్న పరిస్థితి. మీరా జనసేనని విమర్శించేది. బటన్ నొక్కడానికి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తుంటే అచ్యుతాపురం నుంచి మాటూరు వరకు రహదారికి కనీసం బ్లాక్ టాప్ వేయించలేని దుస్థితిలో మీ ప్రభుత్వం ఉంటే మళ్లీ మీరు ఇంకొకరి గురించి మాట్లాడడం. రోడ్డు మీద సీఎం వెళ్తే ఆ రోడ్డుని వేయించుకోలేని దారుణ పరిస్థితిలో మీరున్నారు అని అన్నారు.

అమర్నాథ్ కి ఓటేసి అనకాపల్లి ప్రజలు స్వతంత్రం కోల్పోయారు

* ఓటేసిన ప్రజల స్వతంత్రాన్ని హరించిన ఘనత మీది
* మీరు ముఖ్యమంత్రి మెప్పు కోసం మాట్లాడుతున్నారు
* జనసేన పార్టీకి ఎవరి మెప్పు అవసరం లేదు
* జనసేన మెప్పే చాలా మందికి అవసరం
* జనసేన పీఏసీ సభ్యులు శ్రీ కోన తాతారావు

శతఘ్ని న్యూస్: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాబోయేది జనసేన పార్టీ ప్రభుత్వమేనని.. ముఖ్యమంత్రి కాబోయేది శ్రీ పవన్ కళ్యాణ్ గారేనని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కోన తాతారావు స్పష్టం చేశారు. జనసేన పార్టీకి ఒకరి మెప్పు పొందాల్సిన అవసరం లేదని... జనసేన మెప్పు మీదే ఇతరులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. రాజకీయ పార్టీగా ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలో జనసేనకు స్పష్టత ఉందని, రాష్ట్ర ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వైపు చూస్తున్నారని అన్నారు. ఓటమికి వైసీపీ సిద్ధంగా ఉండాలన్నారు. జనసేన పార్టీపై మంత్రి శ్రీ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. శ్రీ కోన తాతారావు మాట్లాడుతూ..

శ్రీ అమర్నాథ్ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి ప్రజలకు, వ్యాపార వర్గాలకు స్వతంత్రం పోయింది. మంత్రి అయ్యాక క్రషర్లు యాజమాన్యాలకు కూడా అది దూరం అయ్యింది. ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్యే మంత్రి నుంచి మాకు స్వతంత్రం లేదని అనకాపల్లి ప్రజలు వాపోతున్నారు. జనసేన స్వతంత్రం గురించి మాట్లాడే ముందు మీ నియోజకవర్గం స్వతంత్రం గురించి చూసుకోండి. మీ తండ్రి గుడివాడ గుర్నాథ్ మీద అభిమానంతో అనకాపల్లి ప్రజలు మీకు ఓటేసిన పాపానికి మీరు వారి స్వతంత్రాన్ని హరించారు. ఇంతకీ మీ పార్టీలో మీకు స్వతంత్రం ఉందా? శ్రీ విజయసాయిరెడ్డి, సకల శాఖల మంత్రి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డిల అనుమతి లేకుండా జిల్లా మంత్రులు నోరు విప్పగలరా? మీ నియోజకవర్గాలు దాటి బయటకు వెళ్లే దమ్ముందా? మాకు చెప్పే ముందు మీ పార్టీలో మీరు స్వతంత్రం తెచ్చుకోండి. మీ పార్టీలో ఎమ్మెల్యేలకు, ఎంపీలు, మంత్రులకే స్వతంత్రం లేదు.

ముఖ్యమంత్రి మెప్పు కోసమే శ్రీ పవన్ కళ్యాణ్ పై పదే పదే విమర్శలు గుప్పిస్తున్నారు. మంత్రి శ్రీ అమర్నాథ్ మాకు, రాష్ట్ర ప్రజలకు ఒక అనుమానాన్ని నివృత్తి చేయాలని కోరుతున్నాం. త్వరలో మీ నాయకుడు శ్రీ జగన్ రెడ్డి కేసులు ఫైనల్ కాబోతున్నాయి. శిక్ష పడి జైలు ఊచలు లెక్కపెట్టబోతున్నారు. ఇక్కడ చూస్తే తల్లినీ, చెల్లినీ రాష్ట్రం నుంచి సాగనంపేశారు. శ్రీ జగన్ రెడ్డి జైలుకు వెళ్తే ఆ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు. అస్తమానం మీడియా ముందు రంకెలు వేసే అంబటా, అవంతీనా లేదా మీలో మరెవరైనానా? తల్లి చెల్లి ఉండి ఉంటే ఆ బాధ్యతను చక్కబెట్టేవారేమో.. ఇప్పుడు మీలో ఎవరు ఆ బాధ్యత చేపడతారు. మీ పార్టీ తదుపరి నాయకుడు ఎవరు? ఈ ప్రశ్నకు సమాధానం కోసం రాష్ట్ర ప్రజలు మొత్తం చూస్తున్నారు. మీ నోటితోనే సెలవిస్తే బాగుంటుంది అని అన్నారు.

ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయమందించిన మచిలీపట్నం జనసేన

శతఘ్ని న్యూస్: మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 50వ డివిజన్ గోపాల్ నగర్ కు చెందిన బొడ్డాడ సాయి ఇటీవల ప్రమాదానికి గురై ఎడమ చేయి పూర్తిగా నలిగిపోయి అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితిని డాక్టర్లు తెలపడంతో వెండి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సాయి ఆర్థిక పరిస్థితి 50 వ డివిజన్ జనసైనికులను కదిలించింది. 50వ డివిజన్ జనసైనికుల ఆర్థిక సహకారానికి జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మరికొంత నగదును జోడించి డివిజన్ జనసైనికుల సమక్షంలో ఇన్చార్జి బండి రామకృష్ణ బాధితుడు సాయికు 25వేల రూపాయల నగదును అందజేశారు. ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో సంతృప్తి ఉందని తన సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమానికి కులమత పార్టీ బేధం లేకుండా వినియోగిస్తున్నానని 50వ డివిజన్ జనసైనికులు ఐక్యంగా ఉంటూ ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని బండి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, డివిజన్ ఇంచార్జ్ రామినాయుడు, వడ్డీ చిరంజీవి, తోట రాజేష్, వివేక్, వేముల చక్రి, నరసింహ, మైకేల్ మరియు 50వ డివిజన్ జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022

ఆరవ రోజుకి చేరుకొన్న దీక్షలు

శతఘ్ని న్యూస్: ధవళేశ్వరం గ్రామ సమస్యలపై అఖిలపక్షం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి ఆరు రోజులు పూర్తయ్యాయి. కాగా మంగళవారం దీక్షలో పూర్తిగా జనసేన నాయకులు కూర్చున్నారు. సాయంత్రం వారికి జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే రేపటినుంచి ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

తగు న్యాయం జరిగే వరకు జనసేన అండగా ఉంటుంది

నెల్లూరు సిటీ జాఫర్ కాలువ పై ఇళ్ళకు ప్రత్యమ్నాయం చూపకుండా ఉన్న ఫలానా తెల్లవారు జామున ఖాళీ చేయించడం అమానుషం

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్

శతఘ్ని న్యూస్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మైపాడు గేటు కాలువ వద్ద ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండా నిరుపేదల ఇళ్ళను అర్ధరాత్రి వైసీపీ ప్రభుత్వం కూల్చడాన్ని జనసేన పార్టీ తరపున ఖండిస్తూ జనసేన నాయకులు పేదలను పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ మాట్లాడుతూ.... నెల్లూరు సిటీ మైపాడు గేట్ కాలువ కట్ట దగ్గర దాదాపు 30, 40 సంవత్సరాల పైన ఇక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఎన్నో వాగ్దానాలు గత ఎలక్షన్ లో వైఎస్ఆర్సిపి పార్టీ గాని గెలిచిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వచ్చి ఎన్నో హామీలు ఇచ్చి అడుక్కొని ఓట్లేపించుకొని గెలిచి వీళ్ళని ఈరోజు అన్యాయంగా రోడ్లు పాలు చేస్తున్నారు. పొద్దున్నే నాలుగు నాలుగున్నర గంటలకు పోలీసు బలగాలతో, జెసిబిలతో వచ్చి ఇంట్లో పసిబిడ్డలు ముసలి వాళ్లు అని కూడా చూడకుండా వాళ్ళని రోడ్లు పైకి లాగేసి వాళ్ళ ఇంట్లో సామాన్లు ధ్వంసం చేసి పక్కనే ఉన్న కాలవలో వాళ్ల సామాననులు, ఆటోలు, పశువులు కూడ కనికరం లేకుండా నెట్టి పడేశారు. ఈ వైఎస్ఆర్సిపి పార్టీని అనిల్ కుమార్ యాదవ్ గారిని ఒకటి అడుగుతాం మీరు ఇంకెన్ని రోజులు దాడులు అహంకారం తో పాలన చేస్తారు. ఎన్నో వాగ్దానాలు చేశారు ఎన్నో మోసాలు చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వమని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజలను హింసిస్తున్నారు. ఎక్కడ చూసినా కన్నీళ్లు కష్టాలే మిగిలాయి, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం. ఈ అనిల్ కుమార్ యాదవ్ కు మేము ఈ రోడ్డు విస్తరణకి అడ్డు కాదు. కానీ ఎన్నో వాగ్దానాలు ఇచ్చారు అ వాగ్దానాల మీద నిలబడాలి 9 అంకణాలు చోటిస్తాం, ఇల్లు కట్టిస్తాం తర్వాతే వచ్చి రోడ్డు విస్తరణ చేస్తామని మీరు చెప్పారు. కానీ ఈరోజు దారుణంగా వచ్చి ఇల్లులు,దుకాణాలు ధ్వంసం చేశారు. మీ పోలీస్ బలగాలతో వచ్చి పసిబిడ్డల్ని మహిళలను కూడా చూడకుండా కొట్టి రోడ్లమీద లాగి పడేశారు వాళ్ళ ఇల్లు కూల్చేశారు. మేము దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం జనసేన పార్టీ నుంచి వీళ్ళకి అండగా ఉంటాం. తప్పకుండా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. వీళ్ళకు తగు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు నగర అధ్యక్షుడు సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నల్లగుంట, శాంతి నగర్, రాయనపాడు గ్రామాలలో జనసేన రచ్చబండ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గ్రామాల ప్రజలతో మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామెహన్ రావు(గాంధీ)మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ పదవి లేక పోయిన చనిపోయిన రైతులకు లక్ష రూపాయల చొప్పున సొంత డబ్బులు 3000 మందికి ఇవ్వడం జరుగుతుంది. పేద ప్రజలకు అండగా ఉండే వ్యక్తి పవన్ కళ్యణ్ అన్నారు. నిజమైన్న ప్రజాస్వామ్యం జనసేన పార్టీ ద్వారా సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం ప్రసిడెంట్ కొల్లా రాజు, జిల్లా సెక్రటరీ శ్రీమతి చింతల లక్ష్మి మండల నాయకులు కాంతకుమారి, శ్రీనివాస్, కె.ఎన్.కె ప్రసాద్, దుర్గ కోటేశ్వరరావు, శివకృష్ణ, గోపి, జయ, అరవింద్ కుమార్, కిరణ్, కళ్యాణ్ క్రియాశీలక సభ్యులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, వీరమహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గ జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లపంపిణీ

ప్రతి పల్లెలో జనసేన జెండా ఎగరేస్తాం..

శతఘ్ని న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో మంగళవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు క్రియాశీలక సభ్యత్వాలు, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ముకురాల కృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మణ్ గౌడ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి పి ఆర్. రాఘవేంద్ర హాజరయ్యారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు కిట్లు అందజేశారు. అదేవిధంగా పార్టీ బలోపితం కోసం క్రియాశీలకంగా కార్యకర్తలు ముందుకు రావాలి. ప్రతి పల్లెలో జనసేన జెండా ఎగరేయ్యాలి అని జనసైనికులకు దిశ నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో

రేచర్ల శేఖర్, మున్నా సాయి, మార్చల సాయి కుమార్, బాలు బచ్చలకురా, భీమన్, పెరుమల్ల శేఖర్, సూర్య, గౌరవ్, రవి యాదవ్, చందు, ఆదిత్య, రాజు, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022



సభాపతి ఊర్లో ముంపుకి గురువుతున్న రైతు భరోసా కేంద్రం

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస, కలివరం గ్రామంలో పర్యటించిన ఆమదాలవలస జనసేన పార్టీ ఇంఛార్జి రామ్మోహన్. నాగావళి నది ఎక్కువ రావడంతో నది ఒడ్డున కట్టిన రైతు భరోసా కేంద్రం కోతకు గురైంది. రామ్మోహన్ మాట్లాడుతూ... గత సంవత్సరం నాగావళి నది ఒడ్డున కట్టిన ఆరోగ్య కేంద్రం పునాదులు గోడలు కూలిపోవడం జరిగింది. ఆయన ఈ నాయకులకి ఏమి పట్టనట్టు దాని పక్కనే రైతు భరోసా కేంద్రం నిర్మించడం జరిగింది. దాదాపగా 35 లక్షలు ప్రజల డబ్బులు వృధా అయ్యిందని మండిపడ్డారు. ఇప్పుడు ఆ రైతు భరోసా కేంద్రం కూడా కోతకు గురైంది. ఇక్కడ కట్టడానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. దీనికి కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే (సభాపతి), ఎమ్మార్వో మరియు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే నది ఒడ్డున కరకట్టతో పాటు రాయి వేయాలని సూచించారు. లేదంటే ఎప్పటికీ అయిన ప్రమాదం జరగవచ్చుని ఆవేదన వ్యక్తం చేశారు. కలివరం ప్రజలకి బాయందోళనతో ఉన్నారు. కరకట్ట కట్టే వరకు పోరాడుతం అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస జనసేన నాయకులు రాజశేఖర్, బాల మురళి, పైడి ధనుంజయ్, గౌతం మరియు స్థానికలు మరియు కార్యకర్తలు జనసైనుకులు పాల్గొన్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి జనసేన ఆర్థికసాయం

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, గత రెండు సంవత్సరాలనుండి పక్షవాతంతో బాధపడుతున్నారని తెలిసి జనసేన నాయకులతో కలిసి చిన్నబ్బు ని జనసేన నియోజకవర్గం ఇంచార్జి డా.యుగంధర్ పొన్న పరామర్శించడం జరిగింది. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఆత్మకూరు జనసేన

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, పంట నష్టపరిచిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బాధితులకు నష్ట పరిహారం అందించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో రోడ్డు ర్యాలీ మరియు ధర్నా నిర్వహించిన ఆత్మకూరు జనసేన. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

థర్మల్ దీక్షకు జనసేన కణితి కిరణ్ మద్దతు

శతఘ్ని న్యూస్: టెక్కలి, సంతబొమ్మాలి మండలం వడ్డీతాండ్ర గ్రామంలో థర్మల్ పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా ఉద్యమ కాలంలో తమపైన పెట్టిన కేసులను ఎత్తి వేయాలని మరియు జీవో నెంబర్ 1108 ను రద్దు చేయాలని గ్రామస్థులు చేస్తున్న దీక్షలు నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి గ్రామస్తులకు తన మద్దతు తెలియజేసారు. నాటి ప్రజాసంకల్ప యాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఇదే శిబిరాన్ని సందర్శించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 1108జీవోని మరియు ఉద్యమ కారులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని మాట ఇచ్చి నేటికి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఆదిశగా ఏ చర్యలు తీసుకోలేదని కణితి కిరణ్ తెలిపారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఇచ్చిన మాటను వెంటనే నిలుపైకోవలని... లేదంటే వచ్చేది పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ని జనసేన ప్రభుత్వమని, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే 1108 జీవోను, ఉద్యమ కారులపై కేసులను రద్దుచేసి తిరిగి తంపర నేలలపై వారికి పూర్తి సాగు హక్కులు కల్పిస్తామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిన్నారెడ్డి, శ్రీను, అనంతు సింహాచలం, గణపతి, అబోతు వెంకటరమణ, కొత్తూరు హరి మరియు సంతబొమ్మాలి జనసైనికులు పాల్గొన్నారు.

అమ్మిశెట్టి వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్.వి.బాబు

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గ ప్రజల తరపున, జనసేన పార్టీ నాయకులు తరపున, జనసైనికులు మరియు వీర మహిళలు తరపున జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసుకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ఎస్.వి.బాబు. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి పవన్ కళ్యాణ్ ని వెంట ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, కార్యకర్తలు అన్నా అంటే నేనున్నా అనే మంచి నాయకులు అమ్మిశెట్టి వాసు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తే మంచి మనసున్న వ్యక్తి వాసు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తునానని తెలిపారు.

బోనకల్ లో సామూహిక జాతీయ గీతాలాపన

శతఘ్ని న్యూస్:బోనకల్,రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం బోనకల్ మెయిన్ సెంటర్లో జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ విద్యార్థి విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంధం ఆనంద్, బోనకల్ మండల జనసేన పార్టీ కార్యదర్శి అద్దంకి సంతోష్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022

జనసేనానితో గుడివాడ నాయకుల మర్యాదపూర్వక భేటి

శతఘ్ని న్యూస్: గుడివాడ, వైసీపీ పాలనలో గుడివాడ అభివృద్ధి నిలిచిపోయింది పేదల ఇళ్ల స్థలాలు ఎవరికిచ్చారో తెలియదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాలంకి సోదరులు సారధిబాబు, మోహన్ బాబుల మర్యాదపూర్వక భేటీ. అధినేత చెంతకు గుడివాడ నియోజకవర్గ సమస్యలు. సమస్యలపై పోరాటానికి సానుకూలంగా స్పందించిన జనసేనాని. ఇటీవల జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరిన పాలంకి సారధిబాబు ఆయన సోదరుడు మోహన్ బాబులు మంగళగిరి కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రకు తమవంతుగా 4 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా అధినేత పవన్ కళ్యాణ్ తో సుధీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గుడివాడ అభివృద్ధి పూర్తిగా నిలచిపోయిందని, కనీస మౌళిక వసతులు లేక ప్రజలు అడుగడుగునా సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. నిరు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చామని వైసీపీ నాయకులు గొప్పగా చెప్పుకుంటున్న మాటలు పూర్తిగా అవాస్తవం అని చెప్పారు. గుడివాడ పట్టణంలోనే వేలాది మంది పేదలు నేటికీ ఇళ్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ. వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ తిరుగుతున్న విషయాన్ని పవన్ కళ్యాణ్ ముందుంచారు. సుమారు 20 నిమిషాల పాటు సాగిన ఈ మర్యాద పూర్వక భేటీలో ప్రతి సమస్యను సావధానంగా విన్న పవన్ కళ్యాణ్, గుడివాడ నియోజకవర్గ ప్రజల సమస్యలపై జనసేన పార్టీ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎవ్వరికీ భయపడకుండా ప్రజల పక్షాన పోరాటం చేయాలని సూచించారు. పాలంకి సోదరులతో పాటు గుడివాడ జనసేన నాయకులు సందు పవన్ కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని కలసిన వారిలో ఉన్నారు.

బాధితులకు తగిన న్యాయం చేయలేని పక్షంలో ఉద్యమిస్తాం: ఆత్మకూరు జనసేన

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, దేశవ్యాప్తంగా స్వాతంత్ర వజ్రోత్సవ సంబరాలు జరుపుకుంటున్నాము. 75 వసంతాల స్వతంత్రాన్ని అపహాస్యం చేస్తూ నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గం, పెద్ద అబ్బిపురంలో ఒక దురదృష్టకర సంఘటన జరిగింది. పంచాయతీకి చెందిన నిధులను దుర్వినియోగం చేశారని ప్రశ్నించినందుకు ఇమ్మిడి శెట్టి వెంగయ్య అనే రైతు పొలంలో అధికార పార్టీకి చెందిన మదాందులు 98 మామిడి చెట్లను నరికి వేయడమే కాకుండా, రెండు బోర్లను ధ్వంసం చేయడం జరిగింది. ఈరోజు దురదృష్టకరంగా రాష్ట్రవ్యాప్తంగా విష సంస్కృతి వేళ్ళూనుకుంటుంది. యధా రాజా తధా ప్రజా అన్న చందంగా నాయకుల బాటలో నడవాలి అనుకున్నాడో ఏమో, సిగ్గు ఎగ్గు లేకుండా చేసిన పనికిమాలిన పనికి నవరంధ్రాలు మూసుకొని ఒక మూలన కూర్చోకుండా, అచ్చోసిన ఆంబోతులా బరితెగించి చెట్లను నరకడమే కాకుండా యదేచ్ఛగా గ్రామంలోనే తిరగడం ఎంతో విస్మయానికి గురిచేస్తుంది. పోలీస్ శాఖ వారు, ఇప్పటికైనా నిందితుని అరెస్టు చేసి విచారించి బాధితులకు తగిన న్యాయం చేయాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఈ విషయమై ఉద్యమించవలసి వస్తుందని ఈ సందర్భంగా పోలీస్ శాఖకు ఆత్మకూరు జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నామని తెలిపారు.

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలలో ముఖ్య అతిథిగా ఆదాడ

మొదటి రోజు మొక్కలు నాటిన మెగాభిమానులు

విజయనగరం జిల్లా చిరంజీవి యువత &అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం ఆధ్వర్యంలో ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన జనసేన నాయకులు అదాడ

శతఘ్ని న్యూస్: విజయనగరం, మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలను జిల్లా చిరంజీవి యువత మరియు అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమంతో ప్రారంభించారు. స్థానిక 46వ డివిజన్, కనపాక ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి చేతులు మీదుగా మొక్కలు నాటి, ఇంటినిటికి మొక్కలు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆదాడ మోహనరావు మాట్లాడుతూ కళామ్మాతల్లి ముద్దుబిడ్డ, సినీపరిశ్రమకు పెద్దదిక్కు, మెగాభిమానులకు ఆదర్శం మైన చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకొని ఇటువంటి సేవకార్యక్రమాలను చేయటం అభినందనీయమని, ప్రతీఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మెగాభిమానులు చేస్తున్న సేవలను గూర్చి కొనియాడారు. జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి పిడుగు సతీష్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం అధ్యక్షులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునిలు పతివాడ కృష్ణవేణి, రాజేశ్వరి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన నాయకులు డాక్టర్ ఎస్. మురళీమోహన్, అలబోయిన శివ గణేష్ యాదవ్, నొడగల నారాయణరావు, నొడగల సాయి, గొరిపిండి చిరంజీవి, పడగల రామకృష్ణ, సురేష్, అలబోని దీపు, కొండ్రు సాయి, చందక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో తరించడమే జనసేన ముందున్న లక్ష్యం

పవన్ కళ్యాణ్ మాకు స్ఫూర్తి.

ఆర్తనాదాలు వినపడని సమాజం కోసమే మా కృషి.

జనసేన ఇంచార్జి డా.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు, వెదురు కుప్పం మండలం, మొండి వెంగనపల్లి పంచాయతీ, కాపు మొండి వెంగనపల్లి గ్రామ నిరుపేద చిన్న నాగయ్య ను జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి డా.యుగంధర్ పొన్న పరామర్శించారు. ఈ సందర్భంగా డా.యుగంధర్ పొన్న మాట్లాడుతూ... ప్రజా సేవలో తరించడమే జనసేన పార్టీ ముందున్న లక్ష్యమని, ఎక్కడ కష్టాలు ఉంటాయో, ఎక్కడ భాదలు ఉంటాయో, ఎక్కడ కన్నీళ్లు ఉంటాయో, ఎక్కడ వేదనలు ఉంటాయో అక్కడ జనసేన ఉంటుందని తెలిపారు. ఎందరో త్యాగధనుల అడుగు జాడల్లో పయనిస్తున్న పవన్ కళ్యాణ్ మాకు స్ఫూర్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా చిన్న నాగయ్య కు బియ్యం, వంట సరుకులు, కాయగూరలు పంపిణి చేశారు. చిన్న నాగయ్యకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు మంజూరు చేయాలనీ అధికారులను డిమాండ్ చేశారు. ఇళ్ళులేని నిరుపేదకు అన్ని విధాలా ప్రభుత్వం సహాయం ఆంచించాలని కోరారు. జనసేన తరపున మా వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శులు వెంకటేష్, రాఘవ, ప్రధాన కార్యదర్శులు కిరణ్, సతీష్, గుణశేఖర్, కార్యదర్శి మహేష్, సంయుక్త కార్యదర్శి సాయి కృష్ణ, జనసేన నాయకులు అజిత్, కార్వేటినగరం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యదర్శి రూపేష్, జనసైనికులు ఉన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఆగస్టు 2022

పొన్నలూరు మండలాధ్యక్షుడిని అభినందించిన షేక్ రియాజ్

పొన్నలూరు మండలంలో కనపర్తి మనోజ్ కుమార్ కి ప్రజా ఆదరణ పెరిగింది

ప్రజా సమస్యల మీద నిత్యం పోరాటాన్ని కొనసాగిస్తున్న జనసేన మనోజ్ కుమార్

మనోజ్ కుమార్ ఏదైనా ఒక ప్రజా సమస్య మీద పోరాటం చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తాడు.

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండెపి, పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించిన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, నిత్యం ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ, ప్రజల యొక్క ప్రేమాభినందనలను పొందుతూ, రోజురోజుకి పొన్నలూరు మండలంలో ప్రజాదరణ పొందుతూ, సమస్యలను పరిష్కార దిశగా ముందుకు అడుగులు వేస్తున్న వ్యక్తి కనపర్తి మనోజ్ కుమార్ అని షేక్ రియాజ్ తెలియజేశారు. జనసేన పార్టీ ఏదైనా ఒక ప్రజా సమస్య మీద పోరాటం చేస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తుంది, ప్రజలకు అండగా నిలబడుతుంది, దేశ నాయకుల స్ఫూర్తితో జనసేన పార్టీ ముందుకు సాగుతుంది. ముఖ్యంగా పొన్నలూరు మండలంలో ప్రజలకు ఏదైనా సమస్య వస్తే కచ్చితంగా అండగా ఉంటామని మనోజ్ కుమార్ తెలియజేశారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కౌన్సిలర్ శ్రీదేవి

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పట్టణం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించిన పోటీల్లో సుభాష్ చంద్ర బోస్ పురపాలక ప్రాథమిక పాఠశాల (రాతిబడి)విద్యార్థులు ప్రతిభను చాటారు. పోటీల్లో నాలుగు ప్రధమ బహుమతులు సాధించిన అక్కా చెల్లెలు ప్రియాంక, నాగవల్లి లకు 4వ వార్డు జనసేన కౌన్సిలర్ పడాల శ్రీదేవి నానాజీ బహుమతులు ప్రధానం చేసారు. విజేతలు తల్లి తండ్రులు అంకం దేవిక నాగరాజు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ఉపాధ్యాయులను, పలువురు అభినందించారు.

జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన దారం అనిత

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ మంగళగిరి కార్యాలయంలో 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత.

హుస్నాబాద్ జనసేన ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం స్థానిక పట్టణంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల సంతోష్, వినోద్, బొజ్జ నవీన్, కొంకటి కిరణ్, మాచర్ల శ్రీనివాస్, చిరంజీవి, అనిల్ మరియు జనసైనికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సిఎం కావాలని సైకిల్ యాత్ర

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిఎం కావాలని గుంటూరు నుండి లడఖ్ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన గుంటూరు జనసైనికుడు చందు. లడఖ్ లో ఉన్న ఎత్తైన శిఖరం మీద జనసేన జెండా ఎగురవేయాలని చందు ఆకాంక్ష. చందూ యాత్ర దిగ్విజయంగా జరగాలని పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తెలియజేయడం జరిగింది.

బోడపాటి శివదత్ నేతృత్వంలో జయహో భారత్ ర్యాలీ

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, జాతీయ వాదం, జాతీయ సమైక్యత కార్యక్రమాలలో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని నిరూపించిన పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండల జనసైనికులు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి నేతృత్వంలో నక్కపల్లి మండలంలో ఘనంగా జయహో భారత్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

తీర్థ యాత్రలలో భాగంగా జనసేనాని కోసం ప్రత్యేక పూజలు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ పట్టణ నాయకులు, గొర్రెల. మన్మధ రావు, కుటుంబంతో తీర్థ యాత్రలకు వెళ్ళారు. కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరు టు మైసూరు ప్రాంతంలో ఉన్నటువంటి ఇస్కాన్ శ్రీ కృష్ణ దేవాలయం దర్శనాలు దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ యొక్క దేవాలయాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదల పవన్ కళ్యాణ్ పేరు మీద పూజ చేయడం జరిగింది. అలాగే కుమార్తె మహిమతో మన్మధరావు జనసేన పార్టీ యొక్క జెండాను దేవాలయం బయట రైల్వే స్టేషన్ లో ట్రైన్ లో పార్టీ జెండాతో ప్రయాణం సాగించడం.. కర్ణాటక లో పవర్ స్టార్ట్ పవన్ కళ్యాణ్ పెరుగాఒచిన పునీత్ రాజ్ కుమార్ ఆడిటోరియం దగ్గర కూడా జనసేన జెండాలతో ప్రదర్శన చెయ్యడం పవన్ కళ్యాణ్ గారి ఒక అభిమాని చూసి చాలా సంతోషం చెందడంతో మన్మధరావు ఎంతో సంతోషం చెందారు.

పురపాలక పాఠశాలలో జెండా వందనం

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, పురపాలక పాఠశాలలో జెండా వందనం అమలాపురం పట్టణం పురపాలక సంఘ పరిధిలో 9వ వార్డు ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాథమిక పాఠశాలలో జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి వాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మలిశెట్టి మూర్తి, ఉపాధ్యాయురాలు సత్యవతి విద్యా కమిటీ చైర్మన్ గొల్లపల్లి నాగబాబు, ఈతకోట శ్రావణ్, నల్లా చిన్ని, నల్లా ఈశ్వరుడు పాల్గొన్నారు.